ప్రజల మాట ప్రగతి బాట

భద్రాచలం నియోజకవర్గం

# అభివృద్ధే బీఆర్ఎస్ తారక మంత్రం

## ఎమ్మెల్సీ, పార్టీ భద్రాచలం ఎన్నికల ఇన్‌చార్జి తాతా మధుసూదన్


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ తాతా మధుసూదన్


ప్రచారరథాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

భద్రాచలం, నవంబర్ 7: అభివృద్ధే బీఆర్ఎస్ తారక మంత్రమని ఎమ్మెల్సీ, పార్టీ భద్రాచలం ఎన్నికల ఇన్‌చార్జి తాతా మధుసూదన్ అన్నారు. పట్టణంలోని శాంతినగర్‌కాలనీలో మంగళవారం నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలో కరకట్ట పొడిగింపునకు ఇటీవల మంత్రి అజయ్‌కుమార్ శంకుస్థాపన చేశారన్నారు. పనులు పూర్తయితే సుభాష్‌నగర్ కాలనీతో పాటు శాంతినగర్ కాలనీకి గోదావరి వరద ముప్పు తప్పుతుందన్నారు. భద్రాచలం పట్టణాభివృద్ధిని గత పాలకులు పట్టించుకోలేదన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాకే పట్టణవాసులకు మౌలికవసతులు వచ్చాయన్నారు. ప్రజలు వచ్చే ఎన్నికల్లో ఏజెన్సీ సమస్యలు తెలిసిన బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావును గెలిపించుకోవాలన్నారు. వైద్యుడిగా తెల్లం ఏజెన్సీవాసులకు ఎంతో సేవ చేశారన్నారు. రాజకీయ టూరిస్టులకు ఇక్కడి సమస్యలు తెలియవన్నారు. అనంతరం రెండు కాలనీలకు చెందిన పలువురు టీడీపీ నాయకులు ఎమ్మెల్యే మధు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరాయి. ఎమ్మెల్సీ పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

### అభివృద్ధి.. సంక్షమ పథకాలు గులాబీ గెలుపునకు నాంది

భద్రాచలం, నవంబర్ 7: అభివృద్ధి పనులు.. సంక్షమ పథకాలు బీఆర్ఎస్ గెలుపునకు నాంది పలుకుతాయని ఎమ్మెల్సీ, పార్టీ భద్రాచలం ఎన్నికల ఇన్‌ఛార్జి తాత మధుసూదన్ ధీమావ్యక్తం చేశారు. భద్రాచలం పట్టణంలో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారంలో భాగంగతా కళాకారుల ప్రచార రథాన్ని ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ, బీజేపీలు దొందూ దొందేనని స్పష్టం చేశారు. దశాబ్దాల పాటు పాలించిన కాంగ్రెస్ పార్టీతో ప్రజలకు జరిగిన ప్రయోజనమేమీ లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌కు ఓటు వేసి గెలిపించాలన్నారు. కళాకారులు, కార్యకర్తలు పార్టీ అభ్యర్థి తెల్లం వెంకట్రావు గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఇతర పార్టీల నుంచి ఎమ్మెల్యేలుగా గెలిచిన వారు నియోజకవర్గ అభివృద్ధి గురించి పట్టించుకోలేదన్నారు. బీఆర్ఎస్ గెలుపుతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు, అరికెళ్ల తిరుపతిరావు, కొండిశెట్టి కృష్ణమూర్తి, నాయకులు బొలిశెట్టి రంగారావు, రత్నం రమాకాంత్, తాళ్లపల్లి రమేష్ గౌడ్, తాండ్ర నరసింహారావు, రేపాక పూర్ణ, మల్లెల లోకేష్, మదారి పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లో చేరిన వెంకటనర్సమ్మ

భద్రాచలం, నవంబర్ 7 : భద్రాచలం డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీకి పెద్ద షాక్ తగిలింది. 2009 నుంచి 2014 వరకు భద్రాచలం నియోజకవర్గ ఇన్‌చార్జిగా పని చేసిన తెలంగాణ ఉద్యమకారిణి బీరబోయిన వెంకట నర్సమ్మ కాంగ్రెస్ పార్టీని వీడి మంగళవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆమెకు ఎమ్మెల్సీ, భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి తాతా మధుసూదన్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వెంకటనర్సమ్మ మాట్లాడుతూ తెల్లం వెంకట్రావు విజయంలో తాను భాగస్వామ్యం అవుతానని తెలిపారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## జిల్లాలో నాల్గోరోజు 17 నామినేషన్లు

భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 7 (నమస్తే తెలంగాణ) : అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల పర్వం కొనసాగుతున్నది. జిల్లాలో నాల్గోరోజు మొత్తం 17మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు. పినపాక నుంచి ఈసం కృష్ణ, పూనెం రంగయ్య స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు వేశారు. ఇల్లెందులో కోరం కనకయ్య(కాంగ్రెస్), ధరావత్ రవీంద్రనాయక్(బీజేపీ), లకావత్ ప్రసాద్(విద్యార్థుల రాజకీయ పార్టీ), హరిప్రియానాయక్(బీఆర్ఎస్), గుగులోత్ రవి(కాంగ్రెస్), ఆంగోత్ కుమార్(స్వతంత్ర అభ్యర్థులు) నామినేషన్లు వేశారు. కొత్తగూడెంలో మాలోత్ శ్రీనివాస్(స్వతంత్ర అభ్యర్థి), సూరెడ్డి రమాణారెడ్డి(బీజేపీ), కల్తి లెనిన్(స్వతంత్ర), లక్కినేని సురేందర్ జనసేన నుంచి నామినేషన్లు వేశారు. అశ్వారావుపేటలో ఒక్క నామినేషన్ కూడా వేయలేదు. భద్రాచలం నుంచి మర్మం తిరపతమ్మ(స్వతంత్ర), రవ్వా భద్రమ్మ(ధర్మసామ్రాజ్య పార్టీ) నామినేషన్లు వేశారు. ఇప్పటివరకు తొలిరోజు ముగ్గురు, రెండోరోజు ఏడుగురు, మూడోరోజు 13మంది నామినేషన్లు దాఖలు చేశారు.

## రామాలయంలో వెండి ఆభరణాల లెక్కింపు


లెక్కింపు ప్రక్రియను పరిశీలిస్తున్న ఆలయ ఈవో రమాదేవి

భద్రాచలం, నవంబర్ 7: భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయ ఈవో రమాదేవి ఫిబ్రవరి 16న బాధ్యతలు తీసుకున్నారు. అప్పటికే బంగారు ఆభరణాల లెక్కింపు పూర్తయింది. కానీ వెండి ఆభరణాల లెక్కింపు ప్రక్రియ జరుగలేదు. ప్రక్రియను ఆలయ అధికారులు ఆలయ ప్రాంగణంలో మంగళవారం ప్రారంభించారు. సిబ్బంది సాయంత్రం వరకు లెక్కింపు కొనసాగించినా ప్రక్రియ పూర్తి కాలేదు. దీంతో బుధవారమూ లెక్కింపు ప్రక్రియ కొనసాగిస్తామని ఆలయ అధికారులు తెలిపారు.

## నిత్యాన్నదానానికి రూ.లక్ష వితరణ

భద్రాచలం, నవంబర్ 7: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థాన సన్నిధిలో చేపడుతున్న నిత్యాన్నదాన కార్యక్రమానికి మంగళవారం హైదరాబాద్‌కు చెందిన మడి రాజు కుటుంబ సభ్యులు రూ.లక్ష చెక్కును ఆలయ అధికారులకు అందించారు. ఆలయ అర్చకులు దాతలను సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు.

# బీఆర్ఎస్‌తోనే ఏజెన్సీ అభివృద్ధి సాధ్యం

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం


బుర్రవేముల ప్రచారంలో తెల్లం వెంకట్రావు


పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న తెల్లం

దుమ్ముగూడెం, నవంబర్ 7: బీఆర్ఎస్ గెలిస్తేనే ఏజెన్సీ అభివృద్ధి సాధ్యమని పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు అన్నారు. మంగళవారం ఆయన పార్టీ నాయకులతో కలిసి దుమ్ముగూడెం, బుర్రవేముల, ములకపాడు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కార్యకర్తలు, నాయకులు ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. ప్రచారంలో జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణ మూర్తి, మండల కార్యదర్శి కణితి రాముడు, అధికార ప్రతినిధి జానీపాషా, నాయకులు అల్లాడి వెంకటేష్, జిలకర గంగరాజు, డింగి నాగేశ్వరరావు, కొండపల్లి నరేంద్ర, అయ్యపురెడ్డి శ్రీధర్, డేగల రవి, శివ, సిద్ధి వెంకటరమణ పాల్గొన్నారు.

### సీపీఎం నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు

పర్ణశాల, నవంబర్ 7 : మండలంలోని పైడాకులమడుగు గ్రామానికి చెందిన సీపీఎం మండల కమిటీ నాయకుడు కుంజా నాగయ్యతోపాటు 20కుటుంబాలు మంగళవారం బీఆర్ఎస్‌లో చేరాయి. భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం కేసీఆర్ అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరామని, పోడు భూములకు పట్టాలిచ్చి ఆదుకున్న కేసీఆర్ కోసం కారు గుర్తుపై ఓట్లు వేసి వెంకట్రావును అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని వారు పేర్కొన్నారు. పార్టీలో చేరిన మాజీ ఎంపీటీసీ కుంజా వీరమ్మ, సోడి పాపారావు, కుంజా నాగేశ్వరరావు, గొంది నరసింహారావు, వీరయ్య, మట్ట లక్ష్మయ్య, పెద్ద లక్ష్మయ్య, గంగయ్య, కుంజా పోషయ్య, కుంజా చిన్న వీరయ్య, గంగయ్య, లక్ష్మి, రాజేశ్, వీరయ్య, బులమ్మ, నక్క పుష్పరాజు, దేవరాజు, వర్సా రామయ్య ఉన్నారు. ఈ సందర్భంగా సుజ్ఞాపురం, గౌరారం, చింతగుప్ప, పైడిగూడెంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణ మూర్తి, ప్రధాన కార్యదర్శి కణితి రాముడు, అధికార ప్రతినిధి ఎండీ జానీ పాషా, ఎంపీపీ రేసు లక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, సర్పంచ్ సోడి జ్యోతి, ఉపాధ్యక్షుడు తునికి కామేశ్, కొండపల్లి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దుస్తుల పంపిణీ


దుస్తులు అందుకున్న చిన్నారులు వాసవీ, వనిత క్లబ్ ప్రతినిధులు

లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 7 : వాసవీ క్లబ్, వనిత విజయం క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని శ్రీనగర్‌కాలనీ పంచాయతీ ఇందిరా నగర్‌కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం దుస్తులు పంపిణీ చేశారు. మొరిశెట్టి పూర్ణచందర్‌రావు, మొరిశెట్టి సుధల జ్ఞాపకార్థం మొరిశెట్టి భవాని ప్రసాద్, నరసింహారావు ఆధ్వర్యంలో 115 మంది విద్యార్థులు, స్కూల్‌లో పనిచేస్తున్న వంట మనుషులకు దుస్తులు అందించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు సీమకుర్తి మనోహర్, వందనపు శ్రీలక్ష్మి, అనిష్‌కుమార్, బవిరిశెట్టి శైలజ, గుబ్బ భార్గవి, నగేశ్, మనోహర్, శ్యామ్, వందనపు రామారావు, వల్లాల మణిదీప్, చౌడవరపు దత్తు ప్రసాద్, హెచ్‌ఎం మేకల జ్యోతిరాణి, స్కూల్ టీచర్లు పాల్గొన్నారు.

## పర్ణశాలను సందర్శించిన సీఆర్‌పీఎఫ్ కమాండెంట్


పర్ణశాల ఆలయంలో సీఆర్‌పీఎఫ్ కమాండెంట్ ఓంహరి

పర్ణశాల, నవంబర్ 7 : మండలంలోని పర్ణశాల ఆలయాన్ని హైదరాబాద్ సీఆర్‌పీఎఫ్ కమాండెంట్ ఓంహరి, సిబ్బంది వెంకటేశ్వర్లు, రవి మంగళవారం సందర్శించారు. అర్చకులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచవటి నారచీరెల ప్రాంతాన్ని వారు సందర్శించి ఆలయ చరిత్రను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# లొంగిపోయిన మావోయిస్టు పార్టీ దళ సభ్యుడు



వివరాలు వెల్లడిస్తున్న భద్రాచలం ఏఎస్పీ పరితోశ్ పంకజ్

భద్రాచలం, నవంబర్ 7: ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ప్రాంతంలోని మావోయిస్టు పార్టీలో యాక్షన్ టీం సభ్యుడిగా పనిచేస్తున్న భీమా మంగళవారం భద్రాద్రి జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయాడు. భద్రాచలం పట్టణంలోని ఏఎస్పీ కార్యాలయంలో ఏఎస్పీ పంకజ్ పరితోశ్ వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన భీమా 2012లో మావోయిస్టు పార్టీలో చేరి అనేక క్యాడర్ బాధ్యతలు నిర్వర్తించాడు. 2016లో గొల్లపల్లి ఎల్వోఎస్ సభ్యుడిగా, 2017 నుంచి 2018 వరకు జనతన సర్కార్‌లో కీలక బాధ్యతలు నిర్వర్తించారు. తర్వాత 2019 వరకు కిష్టారం ఎల్జీఎస్ సభ్యుడిగా కొనసాగాడు. 2020 నుంచి సౌత్ బస్తర్ డీవీసీలో యాక్షన్ టీం మెంబర్‌గా కొనసాగుతున్నాడు. భీమాకు దండకారణ్యంలో అనేక విధ్వంసక ఘటనలకు ప్రమేయం ఉన్నది. మావోయిస్టు దుశ్చర్యలకు విసిగి వేసారిన భీమా ఇటీవల తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఆపరేషన్ చేయూత' పథకానికి ఆకర్షితుడై పోలీసులకు లొంగిపోయాడు. భీమాకు ప్రభుత్వం నుంచి అందే పునరావస పథకాలు అందిస్తామని ఏఎస్పీ తెలిపారు. సమావేశంలో భద్రాచలం పట్టణ సీఐ నాగరాజ్‌రెడ్డి, పట్టణ ఎస్సై మధుప్రసాద్, అసిస్టెంట్ కమాండెంట్ ప్రీతా సీ పాల్గొన్నారు.